

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 82 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం, 18 ఫిబ్రవరి 2026 | పేజీలు : 5

కొత్తకొండలో ప్రత్యేక పూజలు 4




### జనగామ మున్సిపాలిటీకి..

# లక్కీ లీడర్స్

## అదృష్టం అంటే వారిదే..!

- జనగామ మున్సిపల్ పీఠానికి లక్కీ డ్రా
- చైర్ పర్సన్‌ను కడకంచి బాలమణి
- వైస్ చైర్మన్‌గా భూష పర్వతాలు

2







# నిండు సభలో చేయి గుంజిన్రు


36 మంది కౌన్సిల్ సభ్యులు.. ఎన్నికల అధికారులు ఆసీనులై చైర్మన్ ఎన్నికకు నిర్వహిస్తున్న నిండు సభను కాంగ్రెస్ కౌన్సిలర్లు కౌరవ సభగా మార్చారు. చైర్మన్ ఎన్నికకు నిర్వహిస్తున్న ఓటింగ్‌లో ఓ దళిత మహిళా కౌన్సిలర్ 'చేయి' కిందకు గుంజి సభామర్యాదలు, ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కారు.

3

## కాంగ్రెస్ కౌన్సిలర్ల ఓవర్ యాక్షన్

- దళిత కౌన్సిలర్ ఓటు అడ్డుకునే ప్రయత్నం
- ప్రతిఘటించిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు
- కరుణాకర్ రెడ్డి, పాండు తీరుపై బీఆర్ఎస్ మండిపాటు
- ఎన్నికల కమిషన్, పోలీసులకు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్



## జనగామ మున్సిపాలిటీకి..

# లక్కీ లీడర్స్

### అదృష్టం అంటే వారిదే..!

- జనగామ మున్సిపల్ పీఠానికి లక్కీ డ్రా
- చైర్ పర్సన్‌గా కడకంచి బాలమణి
- వైస్ చైర్మన్‌గా భూష పర్వతాలు

(ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా )

జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు ఎట్టకేలకు లక్కీ డ్రా ద్వారా తెరపడింది. కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎన్నికలు నిర్వహించినా.. ప్రజా తీర్పు రెండు పార్టీలకు సమానంగా రావడంతో విధిలేని పరిస్థితితో ఎన్నికల ని బంధనల ప్రకారం అధికారులు లక్కీ డ్రా నిర్వహించారు. ఈ డ్రాలో చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీకి వరించగా.. వైస్ చైర్మన్ గిరి బీఆర్ఎస్ పార్టీకి దక్కింది.

### సమావేశం సాగింది ఇలా..

చైర్మన్ ఎన్నికకు సోమవారం నిర్వహించిన సమావేశానికి ప్రిసైడింగ్ అధికారి గోపీరాం మంగళవారానికి వాయిదా వేసిన విషయం తెలిసిందే.. మంగళవారం భారీ బందో బస్తు నడుమ సమావేశాన్ని ప్రారంభించారు. ఉదయం 11.30 గంటలకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు 13 మంది, వారికి మద్దతు ఇచ్చే ఇద్దరు స్వతంత్రులతో పాటు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక బస్సులో మున్సిపల్ కార్యాల యానికి

చేరుకున్నారు. తర్వాతా దాదాపు గంటకు అంటే 12.20 గంటలకు కాంగ్రెస్ కౌన్సిలర్లు 13 మంది, మద్దుతు ఇచ్చే ఇద్దరు స్వతంత్రులతో కలిసి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. సభ్యులు అంతా రావడంతో ఎన్నికల అధికారి గోపీరాం చైర్మన్ ఎన్నికను ప్రారంభించారు. అక్షర క్రమంలో తొలుత కాంగ్రెస్ బల పర్చిన చైర్‌పర్సన్ అభ్యర్థి కడకంచి బాలమణి పేరు చద వడంతో కమిటీలో 16 మంది చేతులు ఎత్తి తమ మద్దతు తెలిపారు. ఆ తర్వాత బీఆర్ఎస్ బలపర్చిన గోపగాని సుగుణాకర్ పేరు చదవడంతో మరో 16 మంది చేతులు ఎత్తి మద్దతు తెలిపారు. ఇద్దరికి సమాన ఓట్లు రావడంతో ఎన్నికల నిబంధనల ప్రకారం లక్కీ డ్రా అనివార్యమైంది.

### వరించిన అదృష్టం..

కాంగ్రెస్, బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి గోపీరాం లక్కీ డ్రా నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ మేరకు డ్రాకు సంబంధించిన నిబంధనలు సభ్యులందరికీ వివరించారు. నిబంధనల ప్రకారం కాంగ్రెస్‌కు చెందిన చైర్‌పర్సన్ అభ్యర్థి కడకంచి బాలమణి పేరుతో 5 చిట్టులు, బీఆ ర్ఎస్‌కు చెందిన చైర్మన్ అభ్యర్థి గోపగాని సుగుణాకర్ పేరుతో 5 చిట్టులు ఓ డబ్బాలో వేసి ఆ పది చిట్టిలను కలిపి డ్రా తీశారు. ఈ డ్రాలో కడకంచి బాలమణి పేరు రావడంతో ఆమెను మున్సిపల్ చైర్ పర్సన్ ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వైస్ చైర్మన్ పదవి బీఆర్ఎస్ బలర్చిన ఇండిపెండెంట్ అభ్యర్థి భూష పర్వతాలు, కాంగ్రెస్ బలర్చిన ఇండిపెండెంట్ అభ్యర్థి మారబోయిన పాండుకు ఎన్నిక నిర్వహించగా ఇద్దరికీ



16 చొప్పున సమాన ఓట్లు వచ్చాయి. దీంతో వారికి కూడా లక్కీ డ్రా పద్ధతిలో ఎన్నిక నిర్వహించారు. ఇద్దరికీ ఒక్కొక్కరివి 5 పేర్ల చొప్పున డబ్బాలో వేసి డ్రా తీయగా భూష పర్వతాలు రావడంతో ఆయనను వైస్ చైర్మన్‌గా ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు. అయితే చైర్ పర్సన్ ఎన్నిక సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థులు చేతులు ఎత్తే టైం కాంగ్రెస్ కౌన్సిలర్లు చెంచారపు కరుణాకర్ రెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థి మారబోయిన పాండు కలిసి మరో ఇండిపెండెంట్ అభ్యర్థి సందుపట్ల మంజుల చేయి లాగి అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో సమావేశంలో గంద రగోళం నెలకొంది. బీఆర్ఎస్ కౌన్సిలర్లు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నిరసనకు దిగారు. ఈ నిరసనల మధ్య చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను అధికారులు పూర్తి చేశారు.















# నిండు సభలో చేయి గుంజిన్రు

## జనగామలో కాంగ్రెస్ కౌన్సిలర్ల ఓవర్ యాక్షన్

**36 మంది కౌన్సిల్ సభ్యులు.. ఎన్నికల అధికారులు ఆసీనులై చైర్మన్ ఎన్నికకు నిర్వహిస్తున్న నిండు సభను కాంగ్రెస్ కౌన్సిలర్లు కౌరవ సభగా మార్చారు. చైర్మన్ ఎన్నికకు నిర్వహిస్తున్న ఓటింగ్‌లో ఓ దళిత మహిళా కౌన్సిలర్ 'చేయి' కిందకు గుంజి సభామర్యాదలు, ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కారు. అయినా ఎన్నికల అధికారులు మిన్నకుండిపోయారు. ఎన్నికల తతంగంలో మామన్ అన్నారు. దీనిపై బీఆర్ఎస్ తో పాలు దళిత సంఘాలు భగ్గమంటున్నాయి. 'చేయి' గుంజిన గుండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో జరిగిన ఈ ఘటన ఓటర్లను విస్మయానికి గురి చేసింది. ఇలాంటి నాయకులను మనం ఎన్నుకున్నది అని ముక్కన వేలేసుకునేలా చేసింది.**

**- ఉలప్పలంచి నరేందర్, మన చౌరాస్తా**

- **దళిత కౌన్సిలర్ ఓటు అడ్డుకునే ప్రయత్నం**
- **ప్రతిఘటించిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు**
- **చెంచారపు కరుణాకర్ రెడ్డి, పాండు తీరుపై బీఆర్ఎస్ మండిపాటు**
- **ఎన్నికల కమిషన్, పోలీసులకు ఫిర్యాదు**
- **ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుకు డిమాండ్**

బీఆర్ఎస్‌ను అడ్డుకుని జనగామ చైర్మన్ గిరిని గెల్చుకుందామనుకున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ చెంచారపు కరుణాకర్ రెడ్డి, వారికి మద్దతు ఇచ్చిన ఇండిపెండెంట్ అభ్యర్థి మారబోయిన పాండు అత్యుత్సాహం వారి కొంప ముంచింది. ఓ దళిత మహిళా కౌన్సిలర్ సందుపట్ల మంజుల చేయి లాగి ఓటు వేయకుండా చేయాలనే వారి ప్రయత్నంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఘటన సమావేశంలో ఉన్న అధికారులు, సభ్యులను ఒక్కసారిగా విస్మయానికి గురిచేసింది. చైర్మన్ ఎన్నిక ప్రారంభం కాగా.. ముందుగా కాంగ్రెస్ అభ్యర్థి కడకంచి బాలమణి పేరు అధికారులు ప్రకటించగానే ఆమెకు మద్దతు ఇస్తున్న 16 మంది చేతులు ఎత్తారు. ఆ తర్వాత బీఆర్ఎస్ నుంచి గోపాగాని సుగుణాకర్ పేరు ప్రకటించిన వెంటనే బీఆర్ఎస్ మద్దతు దారులు చేతులు ఎత్తారు. అదే సమయంలో ఇండిపెండెంట్ల బారక్లో ఉన్న సందుపట్ల మంజుల చేయి పైకి లేపగా.. పక్కన కాంగ్రెస్ బారక్‌లో ఉన్న చెంచారపు కరుణాకర్ రెడ్డి ఆమె చేయిని బలవంతంగా కిందకు లాగాడు.. అయినా ఆమె మరో మారు చేయి పైకి లేపడంతో వెనుకాల ఉన్న మారబోయిన పాండు రెండో సారి కిందికి లాగాడాడు. దీంతో సమావేశంలో గందరగోళం నెలకొంది. ఊహించని పరిణామంతో ఒక్కసారిగా షాక్ కు గురైన బీఆర్ఎస్ సభ్యులు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా ప్రతిఘటించారు. కారుణాకర్ రెడ్డి, పాండుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.















# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



**ముల్కనూరు, మన చౌరాస్తా :** రైతులకు పామ్ ఆయిల్ సాగుపై సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ క్రెడిట్ & మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన, వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులు, పామ్ ఆయిల్ రంగ ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన మరియు సెరికల్చర్ అధికారి అనసూయ మాట్లాడుతూ, పామ్ ఆయిల్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాల వివరాలను రైతులకు తెలియజేశారు. ప్రభుత్వ సహాయాన్ని రైతులు సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. వరంగల్ జిల్లా ఉద్యానవన మరియు సెరికల్చర్ అధికారి శ్రీనివాస రావు పామ్ ఆయిల్ సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులను వివరించారు. నోటిల్లేజ్ విధానం, కలుపు మందుల వినియోగం తగ్గింపు, కొమ్మల కత్తిరింపు అవసరం లేకపోవడం వంటి అంశాలను వివరించి, ఫెర్టిగేషన్ ద్వారా ఎరువుల వినియోగంపై ప్రాయోగిక సూచనలు అందించారు. జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ మరియు హనుమకొండ ఏడీఏ ఆది రెడ్డి మాట్లాడుతూ, దేశంలో పామ్ ఆయిల్ డిమాండ్ పెరుగుతుండటంతో దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో పామ్ ఆయిల్ సాగు భారతీయ రైతులకు ప్రాధాన్యత కలిగిన పంటగా మారిందని, రైతులు సాగు విస్తరణపై దృష్టి పెట్టాలని సూచించారు. Jain Irrigation Systems Ltd. జోనల్ మేనేజర్ భవానీ ప్రసాద్ డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే విధానాలు వివరించారు. ఫెర్టిగేషన్ పద్ధతులు, డ్రిప్ ఇరిగేషన్ నిర్వహణ, సంరక్షణపై రైతులకు ప్రాయోగిక మార్గదర్శకాలు అందించారు. జిల్లా ఆయిల్ ఫెడరేషన్ మేనేజర్ శంకర్ మార్కెటింగ్ సౌకర్యాలు, కొనుగోలు విధానం, చెల్లింపుల ప్రక్రియపై వివరించారు. కలెక్షన్ సెంటర్‌లో పంట కొనుగోలు చేసిన మూడు పని దినాల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా చెల్లింపులు జమ అవుతాయని తెలిపారు. వరంగల్ మరియు దామెర ప్రాంతాలకు చెందిన విజయవంతమైన పామ్ ఆయిల్ రైతులు తమ అనుభవాలను పంచుకొని, లాభాలు-సవాళ్లు-పరిష్కారాలపై వివరించారు. కార్యక్రమం ముగింపులో సొసైటీ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను తప్పనిసరిగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. పామ్ ఆయిల్ సాగు అధిక లాభాలు అందించే పంటగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమానికి హాజరై రైతులకు విలువైన సమాచారం అందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# కౌన్సిలర్ భాస్కర్‌కు శుభాకాంక్షలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ మిద్దెపాక భాస్కర్‌కు జనగామ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు పిట్టల సతీష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తనను గెలిపించిన వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. గడప గడపకు తిరుగుతూ మర్యాదపూర్వకంగా కలుస్తూ తనని గెలిపించిన వార్డు యూత్ సభ్యులకు మహిళలకు ప్రతిఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయోత్సవ ర్యాలీలో వార్డు సభ్యులు చింతకుంట్ల శ్రీనివాస్, ఎండి అయోబ్, లింగాల అనిల్, దుసరి సంపత్, బిర్రు శివ, నిడికొండ మహేష్, బోబాల రాజు, మేడిపల్లి కార్తీక్, కాసాని విజయ్, వంగ మహేష్., వార్డు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**భీమదేవరపల్లి,. మన చౌరాస్తా :** మండల ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఈ నెల 21వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక స్వాతంత్ర సమరయోధుల భవనంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈ శిబిరం నిర్వహించబడుతోంది. జిల్లా స్థాయి నిపుణ వైద్యులు, వివిధ విభాగాల ప్రత్యేక వైద్యులు హాజరైతున్నారు.సంబంధిత పరీక్షలు తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, తదుపరి చికిత్స కోసం మార్గదర్శకాలు అందజేయబడతాయి. మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకట్ నారాయణ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఎక్కువ సంఖ్యలో హాజరై ఈ మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కొత్తకొండలో అమావాస్య ప్రత్యేక పూజలు

భీమదేవరపల్లి,మన చౌరాస్తా : ప్రతి నెల అమావాస్య సందర్భంగా శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో భస్మాభిషేకం, అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించి విశేషంగా రుద్ర సహిత చండీహోమం నిర్వహించారు. ఈ నెల అమావాస్య మంగళవారం రావడంతో అమ్మవారిని మంగళ చండికగా ఆరాధించారు.మార్కండేయ పురాణం ప్రకారం శత్రు, రోగ, రుణ విముక్తి కోసం సప్తశతి హవనం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి పి కిషన్ రావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.





# అన్న దానం చేయడం పుణ్య కార్యం

**జనగామ, మన చౌరాస్తా :** ఆకలితో ఉన్న అవసరార్థులకు అన్న ప్రసాద వితరణ చేసి ఆదుకోవడం పుణ్య కార్యం అని లయన్స్ క్లబ్ జనగామ బి బాయ్స్ అధ్యక్షుడు లయన్ కన్న శ్రీనివాస్ అన్నారు. మంగళవారం క్లబ్ సభ్యుడు యాంసాని నవీన్, శ్రీనివాసు సోదరుల నానమ్మ తాతయ్య లచ్చమ్మ నాగయ్య దంపతుల స్మారార్థం అన్న ప్రసాద వితరణ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి మరియు గీతాశ్రమ వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ సభ్యులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రుల పుట్టిన రోజు లేదా వేరే సందర్భాలలో అన్న ప్రసాద వితరణ చేసి ఆకలి తో ఉన్న అవసరార్థులను ఆదుకున్నామనే సంతృప్తిని పొందవచ్చునని అన్నారు. ఈ రోజు కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మంగ వెంకటేశ్వర్లు, పూర్వ అధ్యక్షుడు లగిశెట్టి కిషోర్, ఉపాధ్యక్షుడు కోడిపాక బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# డొనేట్ బుక్ కి సూపర్ స్పందన

**భీమదేవరపల్లి,మన చౌరాస్తా:** భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ ప్రారంభించిన “DONATE A BOOK - BUILD A FUTURE” నినాదానికి స్పందనగా గ్రామ వాస్తవ్యులు ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో సాతురి ప్రభాకర్, ప్రస్తుతం ధర్మసాగర్ ప్రభుత్వ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తూ, ఈరోజు భీమదేవరపల్లి గ్రామపంచాయతీకి తెలంగాణ చరిత్రతో పాటు పోలీస్ కాంపిటీటివ్ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందించారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి దోహదపడే ఈ సేవకు గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరం ఐలయ్య, వార్డు సభ్యులు బొల్లంపల్లి శ్యామ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎలుకపల్లి శ్రీనివాస్, పచ్చునూరి సునీల్, ఎలుకపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ఈ సందర్భంగా పుస్తకాల దానం చేసిన సాతురి ప్రభాకర్ గారిని అభినందిస్తూ, గ్రామంలోని విద్యార్థులకు ఇది ఎంతో ప్రోత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**